క్లుప్తంగా

మంత్రికి రేషన్ డీలర్ల వినతి



మంత్రి కోమటిరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న రేషన్ డీలర్లు

నార్కట్‌పల్లి: స్థానిక వివేరా హోటల్‌లో శనివారం రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని రేషన్ డీలర్లు కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. రేషన్ డీలర్లకు రావాల్సిన ఆరు నెలల కేంద్రం నుంచి వచ్చే కమిషన్, సెప్టెంబర్ 2025నుంచి రావాల్సిన రాష్ట్ర కమిషన్ విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు పారేపల్లి నాగరాజు, ప్రధాన కార్యదర్శి వైద్యుల సత్యనారాయణ, మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు పగిళ్ల వెంకటేశ్వర్లు, నార్కట్‌పల్లి, చిట్యాల, మండల అధ్యక్ష కార్యదర్శులు టి ఉపేందర్, శ్రీనివాస్ గౌడ్, భిక్షం, కట్టంగూరు మండల అధ్యక్షుడు సింహాద్రి, జిల్లా నాయకులు డోగుపర్తి సత్యనారాయణ, చిలకల జనార్దన్, బొల్ల వేణుగోపాలరావు, సముద్రాల యాదయ్య గౌడ్, ఆఫీస్, సలీం, మసూద్ ఖలీమ్, నదీమ్, ఇతర ప్రాంతాల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

30న కొబ్బరికాయల విక్రయానికి వేలం

నార్కట్‌పల్లి : మండలంలోని ఎల్లారెడ్డిగూడెంలో ఈనెల 30న కొబ్బరికాయల విక్రయానికి వేలంపాట నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి చిరుమర్తి వెంకన్న శనివారం ఒక ప్రకటనలోతెలిపారు. టెండర్‌లో పాల్గొనాలకునే వ్యక్తులు రూ.5.50లక్షలను డిపాజిట్‌గా చెల్లించి పాల్గొనాలని తెలిపారు. టెండర్లు దక్కించుకున్న వ్యక్తులకు ఒక ఏడాది పాటు హక్కు వస్తుందని ఆయన తెలిపారు.

25శాతం రిజర్వేషన్ కల్పించాలి

కట్టంగూర్ : మద్యం దుకాణాల్లో కల్లుగీత సొసైటీలకు 25శాతం రిజర్వేషన్ కల్పించాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగోని సీతారాములు అన్నారు. శనివారం కట్టంగూర్‌లో నిర్వహించిన ఆ సంఘం మండల నాలుగో మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. 50ఏళ్లు దాటిన గీత కార్మికులకు ఫించన్‌తో పాటు ద్విచక్ర వాహనాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాచకొండ వెంకన్న, కొప్పుల అంజయ్య, దండెంపల్లి శ్రీను, గుండాల నాగేష్, బుచ్చిరాములు, సత్తయ్య, యాదయ్య, వెంకన్న, అంజయ్య, రాజయ్య ఉన్నారు.


ఆర్థిక సాయం అందజేత

మునుగోడు : మండలంలోని ఊకొండి గ్రామానికి చెందిన కోణం జగాలు, పోగుల సుభాష్, మేడి యాదగిరిలు ఇటీవల మృతి చెందారు. శనివారం ఆ కుటుంబ సభ్యులకు శనివారం ఆ గ్రామ మాజీ ఎంపీటీసీ పోలగోని విజయలక్ష్మి సైదులు రూ.5వేల చొప్పున రూ.15వేల నగదు అందజేశారు. ఆమె వెంట యర్రమాద వెంకన్న, జాల లింగయ్య, మేడి చంద్రస్వామి, దొడ్డి రవి, గంధం లింగస్వామి, వెంకులు, అశోక్ తదితరులు ఉన్నారు.

మెడికల్ కళాశాలకు మృతదేహం అప్పగింత

నకిరేకల్ : పట్టణంలోని మూసీ రోడ్డులో నివాసం ఉంటున్న సిరిపురం సువర్ణ (65) కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతిచెందింది. ఆమెకు కుమార్తె, కుమారుడు ఉన్నారు. స్థానిక లయన్స్ క్లబ్ వారు సువర్ణ నేత్రాలను దానం చేయాలని, అలాగే ఆమె మృతదేహాన్ని మెడికల్ కళాశాలకు అప్పగించాలని కోరారు. దీంతో సువర్ణ కుటుంబ సభ్యులు అంగీకరించారు. దీంతో లయన్స్ ఐ చారిటబుల్ ట్రస్ట్ నల్లగొండ సహకారంతో ఆమె నేత్రాలను సేకరించారు. అనంతరం మృతదేహాన్ని నార్కట్‌పల్లి కామినేని మెడికల్ కళాశాలకు అప్పగించారు. ఈ సందర్భంగా స్థానిక లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రేపాల సతీశ్ మట్లాడారు. ఈకార్యక్రమంలో లయన్స్ వృద్ధాశ్రమం ట్రస్ట్ చైర్మన్ ఎస్.రాంమోహన్ రావు, కార్యదర్శి సూర్యచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు సన్మానం



నార్కట్‌పల్లి : దివ్యాంగులను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

చండూరు : ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన సందర్భంగా సేవా పక్షంలో భాగంగా బీజేపీ ఆధ్వర్యంలోఓ దివ్యాంగులను శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి: సేవా పక్షం 2025 కార్యక్రమంలో బీజేపీ ఆధ్వర్యంలో శనివారం దివ్యాంగులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపి ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, మండల పార్టీ అధ్యక్షుడు మేడబోయిన శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ మెంబర్ నడింపల్లి శ్రవణ్ కుమార్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మునుకుంట్ల గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళి

స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ మంత్రి కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతిని జిల్లాలో ఘనంగా నిర్వహించారు. పలు ప్రజా సంఘాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.
– సాక్షి, నెట్‌వర్క్



నల్లగొండ : బాపూజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అదనపు ఎస్పీ రమేశ్, పోలీసులు, సిబ్బంది



నల్లగొండ టూటౌన్ : బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేస్తున్న మున్సిపల్ కమిషనర్



నల్లగొండ టూటౌన్ : బాపూజీ విగ్రహాన్ని శుద్ధి చేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు వర్షిత్‌రెడ్డి



నల్లగొండ టూటౌన్ : బాపూజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, నాయకులు



నల్లగొండ టూటౌన్ : బాపూజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



గట్టుప్పల్ : పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో..



చిట్యాల : కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, తదితరులు



చండూరు : పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో..



నల్లగొండ టౌన్ : బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..



రామగిరి(నల్లగొండ) : పద్మశాలి అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



తిప్పర్తి : తహసీల్దార్ కార్యాలయంలో..



మర్రిగూడ : ఎంపీడీఓ కార్యాలయంలో..



చండూరు : ఎంపీడీఓ కార్యాలయంలో..

దుర్గాదేవికి అభిషేకం



నల్లగొండ టౌన్ : శాంతినగర్‌లో దుర్గాదేవికి అభిషేకం చేస్తున్న భక్తులు

బాలత్రిపుర సుందరి దేవిగా. .



చిట్యాల : బాలత్రిపుర సుందరి దేవి అలంకరణలో..

మొక్కల సంరక్షణపై శ్రద్ధ చూపాలి

కేతేపల్లి : గ్రామాలలో ఏర్పాటు చేసిన వన నర్సరీల్లో మొక్కల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని డీఆర్‌డీఓ పీడీ వై.శేఖర్‌రెడ్డి సిబ్బందిని ఆదేశించారు. శనివారం కేతేపల్లి మండలంలోని ఇనుపాములలో ఏర్పాట చేసిన వన నర్సరీని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఏపీడీ నర్సింహ్మారావు, ఏపీఓ సురేందర్, ఐకేపీ ఏపీఎం మల్లేష్, ఈసీ లక్ష్మి, టీఏ రమణ, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



కేతేపల్లి : నర్సరీలో మొక్కల సంరక్షణపై సిబ్బందికి సూచనలు చేస్తున్న డీఆర్‌డీఓ

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

కట్టంగూర్ : ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీఓ కార్యాలయం, వెలుగు, ఉపాధి సిబ్బందితో కలిసి స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జ్ఞాన ప్రకాశ్‌రావు, ఏపీడీ నర్సింహ్మారావు, డీపీఎం మోహన్‌రెడ్డి, ఎంఈఓ అంజయ్య, ఎంపీఓ స్వరూపారాణి, ఏపీఓ రాంమోహన్, ఏపీఎం రాములు, టీఏలు, ఈసీలు, వీఓఏలు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు చేతినిండా పని కల్పిస్తున్న హెచ్‌డబ్ల్యూసీఎస్

నకిరేకల్ : చేనేత కార్మికులకు చేతి నిండా పనికల్పిస్తూ వారికి చేనే సహకార సంఘం(హెచ్‌డబ్ల్యూసీఎస్) బాసటగా నిలుస్తుందని ఆ సంఘం పర్సన్ ఇన్‌చార్జ్ చిలుకూరి లక్ష్మీనర్సయ్య అన్నారు. స్థానిక సంఘం డైయింగ్ హాల్‌లో శనివారం ఆ సంఘం సాధారణ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. సంఘం పరిధిలో 863మంది సభ్యులు ఉన్నారని వీరందరికీ సంఘం తరపున లాభాపేక్ష కింది ప్రభుత్వం నుంచి ఒక్కొక్కరి రూ.5 వేల భృతిని ఇచ్చేందుకు తీర్మానం చేసినట్లు తెలిపారు. ఇది సంఘ చరిత్రలో రికార్డుల్లో నమోదుకానుందని ఆశాభావం వెలిబుచ్చారు. కార్మికులు నేత పని విషయంలో వారు అందించే కూలీ వేతనంలో 1శాతం పెంచి ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తతెలిపారు. ఈ మహాసభలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రాపోలు నర్సింహ, సిరిపురం చేనేత సంఘం మాజీ అధ్యక్షుడు అప్పం రామేశ్వర్, స్థానిక నాయకులు పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, రావిరాల మల్లయ్య, చిలుకూరి జనార్దన్, గంజి యల్లయ్య, గోలీ పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ, సర్పంచ్‌ల రిజర్వేషన్లు ఖరారు



కనగల్ : కనగల్ మండల వ్యాప్తంగా సర్పంచ్, ఎంపీటీసీ స్థానిక సంస్థల రిజర్వేషన్ల ను శనివారం సంబంధిత అధికారులు తెలిపారు. మండల వ్యాప్తంగా 31 గ్రామపంచాయతీలకు ఎస్సీ – 06, బీసీ 13, జనరల్ 11 సర్పంచ్ స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి.

దోరేపల్లి (ఎస్సీ మహిళ), శాబ్దులాపురం (ఎస్సీ జనరల్), బోయినపల్లి (ఎస్సీ మహిళా), తిమ్మన్నగూడెం (ఎస్సీ మహిళ), అమ్మగూడెం (ఎస్సీ జనరల్), ధర్వేశిపురం (ఎస్సీ జనరల్), చర్ల గౌరారం (బీసీ మహిళ), చెట్ల చెన్నారం (బీసీ జనరల్), బాలసాయిగూడెం (బీసీ జనరల్), ఇస్లాంనగర్ (బీసీ మహిళ), కురంపల్లి (బీసీ జనరల్), లచ్చుగూడెం (బీసీ జనరల్), పగిడిమర్రి (బీసీ మహిళ), రామచంద్రపురం (బీసీ జనరల్), ఎస్ లింగోటం (బీసీ జనరల్), తేలకంటిగూడెం (బీసీ మహిళ), తుర్కపల్లి (బీసీ మహిళ), చినమాదారం (బీసీ మహిళ), బచ్చన్న గూడెం (జనరల్ మహిళ), బుడుమర్లపల్లి (జనరల్), జి ఎడవల్లి (జనరల్), ఇరుగంటిపల్లి (జనరల్ మహిళ), కనగల్ (జనరల్), లింగాలగూడెం (జనరల్), మారుతినేనిగూడెం (జనరల్ మహిళ), పానుగోడు (జనరల్ మహిళ), రేగట్టే (జనరల్ మహిళ), వేమిరెడ్డిగూడెం (జనరల్), జంగమయ్యగూడెం (జనరల్ మహిళ), ఏం గౌరారం (బీసీ మహిళ), పర్వతగిరి (ఎస్టీ జనరల్)లుగా ఖరారయ్యాయి.

ఎంపీటీసీల వారీగా..

పగిడిమర్రి (బీసీజనరల్), రేగట్టే (జనరల్), కురంపల్లి (బీసీ మహిళ), పానుగోడు (జనరల్), జి ఏడవల్లి (జనరల్ మహిళ), బోయినపల్లి (ఎస్సీ జనరల్), కనగల్ (జనరల్ మహిళ), పర్వతగిరి (బీసీ జనరల్), చర్ల గౌరారం (బీసీ మహిళ), చిన్న మాదారం (జనరల్), తేలకంటి గూడెం (బీసీ జనరల్), తుర్కపల్లి (ఎస్సీ మహిళ)గా కేటాయించారు.

తిప్పర్తి మండలంలో..

తిప్పర్తి : మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లను శనివారం ఆర్డీఓ కార్యాలయంలో ఖారారు చేసినట్లు తిప్పర్తి ఎంపీడీఓ సుధకార్ తెలిపారు.మండలంలోని సర్పంచ్‌ల వారీగా రిజర్వేషన్లు ఇలా.. అనిశెట్టి దుప్పలపల్లి (బీసీ జనరల్), అంతయ్యగూడం (బీసీజనరల్), ఆరేగూడం (జనరల్ మహిళ), గడ్డి కొండారం (ఎస్సీ మహిళ), గంగన్నపాలెం(ఎస్సీ మహిళ), గోదావరిగూడం (ఎస్సీ జనరల్), ఇండ్లూర్ (ఎస్సీ జనరల్), జంగారెడ్డిగూడం (జనరల్), జొన్నగడ్డల గూడం (బీసీ మహిళ), కంకణాలపల్లి (జనరల్ మహిళ), కాశివారిగూడం (జనరల్), మామిడాల (జనరల్) మర్రిగూడం (బీసీ మహిళ), పజ్జూరు (ఎస్సీ మహిళ) రాయినిగూడం (బీసీ మహిళ), రాజుపేట (జనరల్ మహిళ) రామలింగాల గూడం (జనరల్), సర్వారం (బీసీ మహిళ), సిలార్ మియాగూడం (ఎస్సీ జనరల్), సోమోరిగూడెం (బీసీ జనరల్), తానేథార్‌పల్లి (జనరల్ మహిళ), తిప్పర్తి (బీసీ మహిళ), వెంకటాద్రిపాలెం (జనరల్), యాపలగూడం (బీసీ జనరల్), యర్రగడ్డలగూడెం (బీసీ జనరల్) ఎల్లమ్మగూడెం (బీసీ జనరల్)గా ఖరారు చేశారు.

ఎంపీటీసీ వారీగా..

గోదావరిగూడం (బీసీమహిళ), మామిడాల (జనరల్), సర్వారం (బీసీ జనరల్), పజ్జూరు (ఎస్సీ మహిళ), తానేథార్‌పల్లి (ఎస్సీ జనరల్), జంగారెడ్డిగూడెం (జనరల్), రాజుపేట (జనరల్ మహిళ), తిప్పర్తి 1 (బీసీ మహిళ) తిప్పర్తి–2 (బీసీ జనరల్)గా ఖరారు చేసినట్లు ఎంపీడీఓ సుధకార్ తెలిపారు.

నకిరేకల్ మండలంలో..

నకిరేకల్ : నకిరేకల్ మండలం లోని సర్పంచులు, ఎంపీటీసీ స్థానాల రిజర్వేషన్లు శనివారం ఖరారయ్యాయి. జెడ్పీటీసీ స్థానం ఎస్సీ(మహిళ), ఎంపీపీ (ఎంస్సీ మహిళ)లకు కేటాయించారు. సర్పంచ్‌ల వారీగా నెల్లిబండ (ఎస్సీ), చందంపల్లి(ఎస్సీమహిళ), చందుపట్ల (జనరల్ మహిళ), కడపర్తి (జనరల్), నోముల(జనరల్ మహిళ), తాటికల్(జనరల్), గోల్లగూడెం(జనరల్ మహిళ), మంగళపల్లి(ఎస్సీ మహిళ), మండలాపురం(ఎస్సీ), పాలెం (బీసీ), గోరెంకలపల్లి(బీసీ), నర్సింహ్మపురం (బీసీ మహిళ), వల్లాబాపురం(జనరల్), నడిగూడెం(జనరల్ మహిళ), మోదినిగూడెం(జనరల్), మర్రూర్(జనరల్ మహిళ), ఓగోడు(జనరల్)గా కేటాయించారు.

ఎంపీటీసీ వారీగా..

మర్రూర్ (ఎస్సీ మహిళ), మంగళపల్లి (ఎస్సీ), నోముల(బీసీ), తాటికల్(బీసీ మహిళ), కడపర్తి (బీసీ), చందంపల్లి(బీసీ మహిళ), పాలెం(జనరల్), చందుపట్ల(జనరల్), ఓగోడు(జనరల్ మహిళ)గా రిజర్వేషన్లు ఖరారయ్యాయి.

మునుగోడు మండలంలో..

మునుగోడు : మండలంలోని 28గ్రామాల సర్పంచ్‌ల రిజర్వేషన్లు శనివారం చండూరు ఆర్డీఓ కార్యాలయంలో ఖరారు చేశారు. అయితే అందులో ఎస్సీలకు 6, బీసీలకు12, జనరల్ 10 గ్రామాల చొప్పున ఎంపిక చేశారు. జమస్థాన్‌పల్లి(ఎస్సీ జనరల్), కొరటికల్(ఎస్సీ మహిళ), చీకటిమామిడి (ఎస్సీ జనరల్), కచలాపురం (ఎస్సీ జనరల్), కలవ్వకుంట్ల (ఎస్సీ మహిళ), కొంపల్లి(ఎస్సీ మహిళ), బీరెల్లిగూడెం(బీసీ మహిళ), కాశివారిగూడెం(బీసీ మహిళ), దుబ్బకాల్వ(బీసీ జనరల్), రత్తిపల్లి(బీసీ జనరల్), చల్మెడ(బీసీ జనరల్), ఊకొండి (బీసీ మహిళ), పలివెల (బీసీ మహిళ), మునుగోడు(బీసీ మహిళ), పులిపలుపుల(బీసీ మహిళ), ఇప్పర్తి(బీసీ జనరల్), కిష్టాపురం(బీసీ జనరల్), సింగారం (బీసీ జనరల్), జక్కలవారిగూడెం(జనరల్ మహిళ), ఎల్గలగూడెం (జనరల్ మహిళ), రావిగూడెం(జనరల్ మహిళ), గుండ్లోరిగూడెం(జనరల్ మహిళ), కోతులారం(జనరల్), గంగోరిగూడెం(జనరల్), చొల్లేడు(జనరల్), సాలిపురం(జనరల్), కల్వలపల్లి(జనరల్ మహిళ), గూడపూర్(జనరల్)గా ప్రకటించారు.

ఎంపీటీసీల వారీగా

మునుగోడు మండల ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలు రెండు ఎస్సీ జనరల్ ఖరారయ్యాయి. మునుగోడు మండలంలో 13 ఎంపీటీసీ స్థానాలు ఉండగా అందులో ఎస్సీలకు 3, బీసీలకు 6, జనరల్ 4 స్థానాల చొప్పున కేటాయించారు. మునుగోడు 1 (జనరల్), మునుగోడు 2(బీసీ జనరల్), మునుగోడు 3(బీసీ మహిళ), ఊకొండి (ఎస్సీ జనరల్), కొరటికల్ (ఎస్సీ జనరల్), కొంపల్లి (ఎస్సీ మహిళ) ,చల్మెడ (బీసీ మహిళ), పులిపలుపుల(బీసీ జనరల్), చీకటిమామిడి(బీసీ జనరల్), కిష్టాపురం (బీసీ మహిళ), చొల్లేడు (జనరల్), పలివెల (జనరల్ మహిళ), గూడపూర్ (జనరల్ మహిళ)గా కేటాయించారు.

చండూరు మండలంలో..

చండూరు : మండలంలోని ఎంపీటీసీ, సర్పంచ్‌ల రిజర్వేషన్లను శనివారం ఆర్డీఓ కార్యాలయంలో అఖిల పక్ష నాయకుల సమక్షంలో ఖరారు చేశారు. 19 గ్రామపంచాయతీలకు, 8ఎంపీటీసీ, 166 వార్డులకు రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. ఎంపీపీ స్థానం జనరల్ కాగా, జెడ్పీటీసీ జనరల్ మహిళకు కేటాయించారు. గ్రామ పంచాయతీల వారీగా బోడంగిపర్తి (ఎస్సీ), కస్తాల(ఎస్సీ), నెర్మట (ఎస్సీ మహిళ), సిర్దేపల్లి(ఎస్సీ మహిళ), బంగారిగడ్డ (బీసీ మహిళ), చామలపల్లి(బీసీ), చొప్పరివారిగూడం(బీసీ), దోనిపాముల(బీసీ మహిళ), కొండాపురం (బీసీ), పుల్లెంల(బీసీ), తాస్కానిగూడం (బీసీ మహిళ), తిమ్మారెడ్డిగూడం(బీసీ మహిళ), గుండ్రపల్లి(జనరల్), గొల్లగూడం (జనరల్ మహిళ), ఇడికూడ (జనరల్ మహిళ), జోగిగూడం (జనరల్), పడమటితాళ్ల(జనరల్ మహిళ), తుమ్మలపల్లి(జనరల్), ఉడుతులపల్లి (జనరల్)గా కేటాయించారు.

ఎంపీటీసీల వారీగా..

కస్తాల(ఎస్సీ), బంగారిగడ్డ(ఎస్సీ మహిళ), పుల్లెంల(బీసీ మహిళ), బోడంగిపర్తి(బీసీ), కొండాపురం (బీసీ), దోనిపాముల(జనరల్), గుండ్రపల్లి(జనరల్ మహిళ), ఉడుతలపల్లి(జనరల్) స్థానాలుగా రిజర్వ్ అయ్యాయి.

మర్రిగూడ మండలంలో..

మర్రిగూడ : స్థానిక సంస్థల రిజర్వేషన్లను శనివారం ఆర్డీఓ కార్యాలయంలో ఖరారు చేశారు. సర్పంచ్‌ల వారీగా రిజర్వేషన్లు.. కమ్మగూడ (ఎస్టీ మహిళ), కొండూరు (ఎస్టీ జనరల్), దామెరబీమనపల్లి (ఎస్సీ జనరల్), రాంరెడ్డిపల్లి (ఎస్సీ మహిళ), తమ్మడపల్లి (ఎస్సీ జనరల్), ఖుదాబాక్షపల్లి (బీసీ మహిళ), మేటిచందాపురం (బీసీ జనరల్), రాజాపేటతండా (బీసీ జనరల్), సరంపేట (బీసీ జనరల్), శివన్నగూడెం (బీసీ జనరల్), తిరగండ్లపల్లి (బీసీ మహిళ), వట్టిపల్లి (బీసీ మహిళ), వెంకేపల్లి (బీసీ మహిళ), అజ్జిలాపురం (జనరల్), కొట్టాల (జనరల్), లెంకలపల్లి (జనరల్ మహిళ), మర్రిగూడ (జనరల్ మహిళ), యరగండ్లపల్లి (జనరల్) రిజర్వేషన్లు ఖరారయ్యాయి.

ఎంపీటీసీ వారీగా..

మండలంలో పది ఎంపీటీ స్థానాలకు గాను ఖుదాబాక్షపల్లి (ఎస్టీ జనరల్), రాంరెడ్డిపల్లి (ఎస్సీ జనరల్), సరంపేట (ఎస్సీ మహిళ), యరగండ్లపల్లి (బీసీ జనరల్), వట్టిపల్లి (బీసీ మహిళ), లెంకలపల్లి (బీసీ మహిళ), తిరగండ్లపల్లి (బీసీ జనరల్), శివన్నగూడెం (జనరల్), మర్రిగూడ (జనరల్ మహిళ), దామెరబీమనపల్లి (జనరల్) ఖరారైనట్లు తెలిపారు.

ఉత్తమ సేవలతోనే ఉద్యోగులకు గుర్తింపు

నల్లగొండ టౌన్ : ఉత్తమ సేవలతోనే ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు గుర్తింపు వస్తుందని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. శనివారం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కడారి మల్లేష్‌యాదవ్‌ను ఆయన సన్మానించారు. యాదవ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కడారి మల్లేష్ వివిధ హోదాల్లో పని చేస్తూ ప్రస్తుతం ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో విధులు నిర్వర్తిస్తున్నట్లు తెలిపారు. వేలాది మంది విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్ది రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యయ అవార్డును సాధించడంపై అభినందించారు. ఈ కార్యక్రమంలో యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు తరాల పరమేష్ యాదవ్, డాక్టర్ బెల్లి యాదయ్య, లింగయ్య, సైదులు, మొప్పిడి మల్లయ్య, నారాయణ, గంగుల చందు వంశి, బెల్లి నాగరాజు, ఆంజనేయులు, జానయ్య, జగదీస్, రాంచంద్రు, యాదయ్య, కొమరయ్య, సైదులు పాల్గొన్నారు.



మల్లేష్ యాదవ్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ సత్యం

పోషక పదార్థాలను సద్వినియోగం చేసుకోవాలి



నకిరేకల్ : శివాజీనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన చేస్తున్న అధికారులు

నకిరేకల్ : అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషక పదార్థాలను సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్‌కుమార్ కోరారు. పోషణ మాసం సందర్భంగా నకిరేకల్ లోని శివాజీ నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహారం ప్రాముఖ్యత గురించి చిరు ధాన్యాలపై తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు గల ఆహార పదార్థాలు ఎలా తయారు చేసుకోవాలనే కార్యక్రమంపై శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అన్నప్రాసాన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, స్థానిక మున్సిపల్ వార్డు కౌన్సిలర్ బానోతు వెంకన్న, ఐసీడీఎస్ సూపర్ వైజర్లు సునీత, పద్మ, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

కట్టంగూర్ : పౌష్టికాహారంతోనే ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని సీడీపీఓ అస్రం అంజుమ్ అన్నారు. పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లల వైద్య నిపుణులు జాన్సీరాణి, వైద్యాధికారి వెంకటేష్, సూపర్‌వైజర్ బూరుగు శారదారాణి, ఎస్ పద్మావతి, మంగ, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్‌లు, అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.

అందరూ భాగస్వాములు కావాలి

నకిరేకల్ : స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని నకిరేకల్ మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితా శ్రీనివాస్ గౌడ్ అన్నారు. నకిరేకల్‌లోని మున్సిపాలిటీ ఆధ్వర్యంలో జనవిజ్ఞాన వేదిక, పర్యావరణ పరిరక్షణ వేదిక, లయన్స్ క్లబ్ సహకారంతో శనివారం స్వచ్ఛత హీ సేవాలో భాగంగా ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మున్సిపల్ అధికారులు, ఆయా స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులతో కలిసి పలు వీధుల్లో చీపురులు చేతపట్టి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలనుద్దేశించి మాట్లాడారు. స్వచ్ఛ నకిరేకల్ దిశగా ప్రజలందరూ తమ పరిసరాల పరిశుభ్రతకు తోడ్పాటనందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రంజిత్‌కుమార్, ఆయా సంఘాల ప్రతినిధులు కనుకుంట్ల విద్యాసాగర్‌రెడ్డి, రేపాల సతీష్, వంటిపాక నగేష్, శంకర్, కందాల పాపిరెడ్డి, ఎస్.రాంమోహన్‌రావు, స్థానిక మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



నకిరేకల్ : వీధులను శుభ్రం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత, కమిషనర్ రంజిత్‌కుమార్

ఘనంగా బతుకమ్మ సంబరాలు



రామగిరి (నల్లగొండ) : జిల్లా కోర్టులో బతుకమ్మ ఆడుతున్న మహిళా న్యాయవాదులు, సిబ్బంది



మంత్రి కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయం(ఇందిరా భవన్)లో..



నల్లగొండ టౌన్ : ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో బతుకమ్మ ఆడుతున్న ఉద్యోగులు